https://teluguislam.net



# ఉపవాసం భంగంకాని పరిస్థితులు

**80వ అంశం:** మరిచిపోయి, పొరబాటున ఏదన్నా తినటం, త్రాగటం వల్ల ఉపవాసం భంగం కాదు, పైగా దానివల్ల ఉపవాసానికి ఎలాంటి దోషం కూడా రాదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (إِذَا نَسِيَ فَأَكَلَ وَشَرِبَ فَلْيُتِمَّ صَوْمَهُ فَإِنَّمَا أَطْعَمَهُ اللّٰهُ وَسَقَاهُ) رواه البخاري[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఎవరయినా మరిచిపోయి ఏదన్నా తింటే త్రాగితే, వారు తమ ఉపవాసాన్ని కొనసాగించాలి. ఎందుకంటే దేవుడే వారికి తినిపించాడు, త్రాపించాడు. *(బుఖారీ)*[1]

**81వ అంశం:** మిస్వాక్ చేయటం వల్ల ఉపవాసానికి ఎలాంటి దోషం కలగదు.

عَنْ عَامِرِ بْنِ رَبِيعَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: رَأَيْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَسْتَاكُ وَهُوَ صَائِمٌ مَالَا أُحْصِي أَوْ أَعُدُّ. رواه البخاري[2]

హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ (రజి) కథనం : దైవప్రవక్త(సల్లం) ఉపవాస స్థితిలో లెక్కలేనన్ని సార్లు మిస్వాక్ చేయటం నేను చూశాను. *(బుఖారీ)*[2]

**82వ అంశం :** ఎండ తీవ్రత వల్ల ఉపవాసి తలపై నీళ్లు పోసుకోవచ్చు. దాని వల్ల ఉపవాసంలో ఎలాంటి లోపం రాదు.

عَنْ اَبِي بَكْرِ بْنِ عَبْدِ الرَّحْمٰنِ رَحِمَهُ اللّٰهُ عَنْ رَجُلٍ مِنْ اَصْحَابِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: أَرَأَيْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ بِالْعَرْجِ يَصُبُّ عَلَى رَأْسِهِ الْمَاءَ وَهُوَ صَائِمٌ مِنَ الْعَطَشِ أَوْ مِنَ الْحَرِّ. رواه ابوداود[3] (صحيح)

హజ్రత్ అబూబక్ర్ బిన్ అబ్దుర్రహ్మాన్ (రహ్మాలై) కథనం ప్రకారం దైవప్రవక్త అనుచరుల్లో ఒకాయన ఇలా తెలియజేశారు : దైవప్రవక్త (సల్లం) ఉపవాస స్థితిలో ఎండతీవ్రత లేక దాహం మూలంగా తలపై నీళ్లు పోసుకుంటుండగా నేను చూశాను. *(అబూదావూద్-సహీహ్)*[3]

**83వ అంశం :** ఉపవాస స్థితిలో మర్మాంగం నుండి మజీ (చిక్కటి జిగట పదార్థం) వెలువడటం వల్ల లేక నిద్రలో వీర్యస్ఖలనం జరగటం వల్ల ఉపవాసం భంగం కాదు. దానివల్ల ఉపవాసానికి ఎలాంటి దోషం రాదు.

---

1) *జుబైదీగారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం - 940 వ హదీసు*

2) *ఉపవాస ప్రకరణం*

3) *అల్బానీగారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2072వ హదీసు*

https://teluguislam.net



قَالَ ابْنُ عَبَّاسٍ وَعِكْرِمَةُ رَضِيَ اللهُ عَنْهُمْ: أَلصَّوْمُ مِمَّا دَخَلَ وَلَيْسَ مِمَّا خَرَجَ رواه البخاري[1]

ఇబ్నె అబ్బాస్ మరియు ఇక్రిమా (రజి)లు ఇలా అంటున్నారు: ఉపవాసం ఏదయినా వస్తువు శరీరంలోకి ప్రవేశించటం మూలంగా భంగమవుతుంది. అంతేగాని బయటికి రావటం మూలంగా కాదు. *(బుఖారీ)*[1]

**84వ అంశం :** తలకు నూనె రాసుకోవటం వల్ల, తల దువ్వుకోవటం వల్ల, కళ్లకు సుర్మా పూసుకోవటం వల్ల ఉపవాసానికి ఎలాంటి దోషం ఉండదు.

**85వ అంశం :** కూరల రుచి చూడటం వల్ల, ఉమ్మిని మ్రింగటం వల్ల ఉపవాసంలో ఎలాంటి లోపం ఏర్పడదు.

**86వ అంశం :** దోమ, ఈగలాంటివి గొంతులోకి వెళ్ళిపోవటం వల్ల లేక వాటిని బయటికి తీయటం వల్ల ఉపవాసంలో ఎలాంటి లోపం ఏర్పడదు.

قَالَ ابْنُ مَسْعُوْدٍ رَضِيَ اللهُ عَنْهُ: إِذَا كَانَ صَوْمُ أَحَدِكُمْ فَلْيُصْبِحْ دَهِينًا مُتَرَجِّلًا[1] قَالَ الْحَسَنُ: لَابَأْسَ بِالسَّعُوْطِ لِلصَّائِمِ إِنْ لَّمْ يَصِلْ إِلَى حَلْقِهِ وَيَكْتَحِلُ[2] قَالَ ابْنُ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا: لَا بَأْسَ أَنْ يَتَطَعَّمَ الْقِدْرَ أَوِ الشَّيْءَ[3] قَالَ عَطَاءٌ يَبْتَلِعُ رِيْقَهُ[4] قَالَ الْحَسَنُ: إِنْ دَخَلَ حَلْقَهُ الذُّبَابُ فَلَا شَيْءَ عَلَيْهِ[5]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) ఇలా అంటున్నారు : "మీలో ఎవరైనా ఉపవాసముంటే వారు తలకు నూనె రాసుకొని తలదువ్వుకోవాలి".[1]

హజ్రత్ హసన్ (రజి) ఇలా అంటున్నారు : ఉపవాసి ముక్కులో మందు పోసుకోవటంలో ఎలాంటి తప్పు లేదు. అయితే ఆ మందు గొంతులోకి దిగకూడదు. అదే విధంగా ఉపవాసి కళ్లకు సుర్మా కూడా పూసుకోవచ్చు.[2]

ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా అంటున్నారు : ఉపవాసి కూర లేక మరేదయినా వస్తువు రుచి చూస్తే తప్పు లేదు.[3]

అతా (రహ్మలై) ఇలా అంటున్నారు : ఉపవాసి ఉమ్మిని మ్రింగవచ్చు.[4]

హసన్ (రజి) ఇలా అంటున్నారు : ఉపవాసి గొంతులోకి ఈగ వెళ్ళిపోతే దానివల్ల అతని ఉపవాసానికి నష్టమేమీ ఉండదు.[5]

**87వ అంశం :** ఎవరికయినా గుస్ల్ (స్నానం) చేయవలసిన అవసరమై ఉండి అలస్యంగా నిద్రలేస్తే వారు ముందుగా సహరీ భుజించి ఆ తర్వాత స్నానం చేయవచ్చు. అయితే సహరీ (అన్నం) తినే ముందు వుజూ చేసుకోవాలి.

---

*1) ఉపవాస ప్రకరణం*

*1, 2, 3, 4, 5 అన్నీ బుఖారీలోని ఉపవాస ప్రకరణంలోనివి.*

https://teluguislam.net



عَنْ أَبِى بَكْرِ بْنِ عَبْدِ الرَّحْمٰنِ رَحِمَهُ اللّٰهُ قَالَ: كُنْتُ أَنَا وَأَبِى فَذَهَبْتُ مَعَهُ حَتّٰى دَخَلْنَا عَلٰى عَائِشَةَ رَضِىَ اللّٰهُ عَنْهَا قَالَتْ: أَشْهَدُ عَلٰى رَسُوْلِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِنْ كَانَ لَيُصْبِحُ جُنُبًا مِنْ جِمَاعٍ غَيْرِ احْتِلَامٍ ثُمَّ يَصُوْمُهُ ثُمَّ دَخَلْنَا عَلٰى أُمِّ سَلَمَةَ فَقَالَتْ مِثْلَ ذٰلِكَ. رواه البخاری

హ॥జ్రత్ అబూబక్ర్ బిన్ అబ్దుర్రహ్మాన్ (రహ్మాలై) కథనం : ఓ రోజు నేను మరియు మా నాన్న ఇద్దరం హ॥జ్రత్ ఆయిషా (రజి.అన్హా) ఇంటికి వెళ్ళాం. అప్పుడామె ఇలా వివరించారు : దైవప్రవక్త (సల్లం) ఒక్కోసారి నిద్రలో వీర్య స్ఖలనం మూలంగా కాకుండా సంభోగం మూలంగా కలిగే లైంగిక అశుద్ధావస్థలో నిద్రలేస్తే (స్నానం చేయకుండా) ఆయన అలాగే ఉపవాసముండేవారు. (ఆ తర్వాత ఫజ్ర్ నమాజ్‌కు ముందు స్నానం చేసేవారు.)

అక్కణ్ణుంచి మేమిద్దరం ఉమ్మె సలమా (రజి.అన్హా) ఇంటికి వెళ్లాం. అప్పుడు ఆమె కూడా అదే మాట అన్నారు. *(బుఖారీ)*[1]

عَنْ عَائِشَةَ رَضِىَ اللّٰهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا كَانَ جُنُبًا فَأَرَادَ أَنْ يَأْكُلَ أَوْ يَنَامَ تَوَضَّأَ وُضُوْءَهُ لِلصَّلَاةِ. رواه مسلم[2]

హ॥జ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) లైంగిక అశుద్ధావస్థలో అన్నం తినాలనుకుంటే లేదా పడుకోవాలంటే ముందుగా నమాజుకు మాదిరి వుజూ చేసుకునేవారు. *(ముస్లిం)*[2]

**88వ అంశం:** భావోద్రేకాలు అదుపులో ఉంటాయన్న నమ్మకముంటే ఉపవాస స్థితిలో భార్యను ముద్దు కూడా పెట్టుకోవచ్చు.

**89వ అంశం :** ఎండ తీవ్రత మూలంగా ఉపవాసి స్నానం చేయటం, పుక్కిలించటం చేయవచ్చు.

عَنْ عُمَرَ رَضِىَ اللّٰهُ عَنْهُ قَالَ: هَشَشْتُ فَقَبَّلْتُ وَأَنَا صَائِمٌ فَقُلْتُ: يَا رَسُوْلَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ صَنَعْتُ الْيَوْمَ أَمْرًا عَظِيْمًا قَبَّلْتُ وَأَنَا صَائِمٌ. فَقَالَ: أَرَأَيْتَ لَوْ مَضْمَضْتَ مِنَ الْمَاءِ وَأَنْتَ صَائِمٌ. قُلْتُ: لَا بَأْسَ بِهِ، فَقَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَمَهْ؟ رواه احمد وابوداود[3] (صحيح)

---

1) ఉపవాస ప్రకరణం    2) అల్‌బానీగారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 162వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ ఉమర్ (రజి) కథనం : ఓ రోజు నా మనసులో కోరిక పుట్టింది. ఉపవాస స్థితిలోనే నేను నా భార్యను ముద్దుపెట్టుకున్నాను. ఆ తర్వాత (కంగారు పడుతూ) దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి "దైవప్రవక్తా! ఈ రోజు నేను చాలా పెద్ద (తప్పు) పని చేశాను. ఉపవాస స్థితిలో (భార్యను) ముద్దుపెట్టుకున్నాను" అని చెప్పాను. అందుకాయన "అలాగా, అయితే ఉపవాస స్థితిలో నోటిలోకి నీళ్లు తీసుకొని పుక్కిలించటం (కూడా తప్పేనంటావా)?" అని అడిగారు. నేను "అది తప్పు కాద"న్నాను. ఆ మాట విని ఆయన "మరి అందులో మాత్రం తప్పేముంది?" అని అన్నారు. (అహ్మద్, అబూదావూద్-సహీహ్)[1]

**90వ అంశం: ఉపవాస స్థితిలో శరీరం నుండి చెడు రక్తం తీయించుకోవచ్చు.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِیَ اللهُ عَنْهُمَا قَالَ: أَحْتَجَمَ النَّبِیُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَهُوَ صَائِمٌ. رواه البخاري[2]

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఉపవాస స్థితిలో శస్త్ర చికిత్స ద్వారా శరీరం నుండి చెడు రక్తం తీయించుకున్నారు. (బుఖారీ)[2]

గమనిక : చికిత్స నిమిత్తం సూది, బ్లేడు, కత్తి మొదలగు వాటి ద్వారా శరీర భాగాలను, గాయపరచి చెడు రక్తాన్ని బయటికి తీస్తారు. దీన్ని అరబీలో "ఇహ్తిజామ్" అని అంటారు.



1) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2089వ హదీసు

2) జుబైదీ గారి సహీహ్ బుఖారీ -సంక్షిప్తం-942వ హదీసు